03ATP22_03ATP22.qxd 22-12-2025 PM 11:29 Page 1



# ఎవరిని అడిగి ఎంజిఎన్ఆర్ఇజిఎ 2005 రద్దు..?

## - ఇది కూలీల మెడకు ఉరి.. - ఉపాధి హామీ సోషియల్ ఆడిట్ మాజీ స్టేట్ రిసోర్స్ పర్సన్ కె.వి రమణ

అనంతపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

2005లో యూపీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005ను (ఎం.జి.ఎన్.ఆర్.ఇజి.ఎ) అందరి ఆమోదంతో తీసుకువస్తే, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎవరిని అడిగి, ఎవరిని సంప్రదించి రద్దు చేసిందని..?ఏకపక్షంగా రద్దు చేసే అధికారం ఎవరిచ్చారని, ఇది కూలీల మెడకు ఉరి వంటిదని ఉపాధి హామీ సోషియల్ ఆడిట్ మాజీ స్టేట్ రిసోర్స్ పర్సన్ కె.వి రమణ పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ..ఈ పథకంలో పనిచేస్తున్న కూలీలు రద్దు చేయమన్నారా..? ఆ కూలీలకు నాయకత్వం వహిస్తున్న కూలి సంఘాలు, కార్మిక సంఘాలు, ఈ చట్టం రూపకల్పనకు కృషిచేసిన స్వచ్ఛంద సంస్థలు( ఎన్జీవో) మార్చమని, రద్దు చేయమని చెప్పాయా..? లేదే. నిన్నటి దినం పార్లమెంటులో ఆమోదం పొందిన విబీజి రామ్‌జి చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం కంటే బాగున్నదని, దీని ద్వారా కూలీలు మరింత ఎక్కువ ప్రయోజనం, సామాజిక భద్రత పొందుతారని ఎవరు చెప్పారు..?ఎవరి ఆమోదం తీసుకున్నారు..? అంటూ ప్రశ్నించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ లో గ్రామ కార్యదర్శి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరూ ప్రత్యక్ష బాధ్యత కలిగి పటిష్టంగా ఉన్న చట్టం విబిజి రామ్‌జి చట్టం ద్వారా 150 పని దినాలను 125కు కుదించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పని దినాలు పెంచడానికి వీలు లేకుండా పోయింది. 40 నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి, అంటే ఆయా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బట్టి వారి దయాదాక్షిన్యాలను బట్టి ఈ పథకం అమలు జరుగుతుంది. వ్యవసాయ పనుల కాలంలో 60 రోజులు పని పెట్టకూడదు. అంటే వ్యవసాయ కూలీలు కూలి రేట్లు పెంచుకునే అధికారం లేకుండా, రాయలసీమ లాంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో పని అడగడానికి వీలు లేకుండా చేసి, పెత్తందార్లు ఎంత కూలి ఇస్తే అంతకే పని చేసే బానిసత్వంలోకి నెట్టి, సామాజిక రక్షణ నుండి కష్టజీవులను దూరం చేసేదే ఈవిబిజి రామ్ జి చట్టం అని ఉపాధి హామీ సోషియల్ ఆడిట్ మాజీ స్టేట్ రిసోర్స్ పర్సన్ కె.వి రమణ పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగంలో కార్పోరేటికరణ ధోరణిని సాగనివ్వం

## - యుటిఎస్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్



నూతనంగా ఎన్నికైన యుటిఎస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. వీరు మాట్లాడుతూ.. ప్రభుత్వం సంస్కరణల మాటున విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ సంక్షోభంలోకి నెట్టుతుందని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా బోధనేతర పనులు రోజు, రోజుకు పెంచడం ఉపాధ్యాయులను మనో వేదనకు గురి చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను దూరం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్లు గోవిందరాజులు, లింగమయ్య, రమణయ్య రామప్ప చౌదరి సరళ, రాఘవేంద్ర జిల్లా కార్యదర్సులు అర్జున్, ప్రమీల, అబ్దుల్ వాహబ్, శేఖర్, సంజీవులు, రవికుమార్ రాముడు సుబ్బారాయుడు,ఆడిట్ కన్వీ నర్ చంద్రమోహన్, మండల భాద్యులు పాల్గొన్నారు. రాష్ట్ర సహ ధ్యక్షులు సురేష్ కుమార్, ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. రాష్ట్ర ఆడిట్ మెంబెర్ రమణ య్య సహకరించారు. జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, అధ్యక్షులు వి.కోటే శ్వరప్ప సహాధ్యక్షలు రామప్ప చౌదరి, సరళ, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్సులుగా అర్జున్, ప్రమీల, రవికుమార్, చంద్ర మోహన్, రాముడు, శేఖర్, సంజీవ్, ఓబులేసు, రామాంజినేయులు, రాష్ట్ర కౌన్సిలర్సగా గోవిందరాజులు, లింగ మయ్య, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపా ధ్యాయ సంక్షేమంలో జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు. కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్.

అనంతపురం రూరల్, డిసెంబర్ 22 ప్రభాత వార్త: అనంత రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చిన ఆయన ఆదేశాలను కొంత మంది మండల అధికారులు భేతకారు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేదు, సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహసీల్దార్ మోహన్ కు మార్ నిర్వహిం చగా ఈకార్యక్రమానికి కొన్ని శాఖల మండల అధికారులు మాత్రమే హాజరయ్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు తాసిల్దార్ మోహన్ కుమార్, స్వీకరిం చారు.ప్రజల సమస్యలు పరిష్కారించడానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలు



జడ్పిటిసిని సన్మానిస్తున్న దృశ్యం.

. అనంతపురం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సాంకేతిక వి ద్యా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 28వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్2025ని ఉమ్మడి అనం తపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ, రూరల్ జడ్పీటీసీ చంద్రకుమార్ లు జ్యోతిని వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసం ఎంత అవసరమో, శారీరక ధృడత్వం కూడా అంతే అవసరమని, క్రీడలు వ్యక్తి వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు. గెలుపు ఓట ములు సర్వ సాధారణం అని, వాటిని పక్కన పెట్టి కీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము జడ్పిటిసి జూటూరు చంద్ర కుమార్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జయచంద్రా రెడ్డి, సిబ్బంది మరియు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

## అరటి రైతు లకు అవగాహన సదస్సు



అరటి గేలను పరిశీ లిస్తున్న అధికారు లు

నార్పల డిసెంబర్ 22, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అరటి రైతులు అభివృద్ధి చెందాలని డిస్టిక్ ఆర్టికల్చర్ అధికారులు సువర్ణ అవకాశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, మరియు నార్పల మండల హార్టికల్చర్ అధికారులు మండల కేంద్రం లోని గడ్డంనాగేపల్లి గ్రామం నందు అరటి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి నెట్టికంటయ్య మాట్లాడుతూ అరటి గెలకు పాలిటిన్, నాన్ ఓవెన్ (అల్లినది కాదు )వీటిని తొడగడం ద్వారా అరటిగెలకు తెగుళ్ళు, వ్యాధులు అలాగె పర్యావరణ నష్టం నుండి రక్షించడానికి, మరియు పండ్ల నాణ్యత,దిగుబడిని మైక్రోక్లైమేట్‌ను సృష్టిసత్రుందన్నారు. ఎండలో కాలడం లేదా రాలిపోవడం వల్ల వచ్చే మచ్చల ను నివారిస్తాయన్నారు. అరటి గెల బరువును 2030 వరకు మెరుగుపర చడానికి తోడ్పడతాయన్నారు. అలాగే అరటి గెలకు కవర్లు వేసుకునే రైతు లకు ఎకరాని కి 10000 రూపాయలు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు ఉద్యాన శాఖ అందిస్తుందన్నారు. ఆసక్తిగల అరటి రైతులకు సమీప రైతు సేవా కేంద్రా లలో కానీ, సంబంధిత ఉద్యాన శాఖ అధికారులు కానీ సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అరటి రైతులు పాల్గొన్నారు.

## ఆ ర్ టి సి లో పదోన్నతులు పొందిన వారికి ఘన సన్మానం



ఆర్టీసీలో పదోన్నతులు పొందిన వారి ని సన్మానిస్తున్న అధికారులు, సహ ఉద్యోగులు

అనంతపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం(ఆ ర్ టి సి )లో పని చేస్తూ పదోన్నతులు పొందిన బి. రామాంజినేయులు , యం. యల్. నరసయ్య , టి. ఈశ్వరప్ప లను సోమవారం ఘనంగా అధికారులు, సహ ఉద్యోగులు సన్మానించారు. బి. రామాంజినేయులు డెప్యూటీ సూపర్ఇంటెండెంట్ (పర్సనల్) నుండి కదిరి డిపోలో సూపర్ఇంటెండెంట్ (పర్సనల్) గా పదోన్నతి పొందాడు. యం. యల్. నరసయ్య జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) నుండి ఉరవకొండ డిపో నందు సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) గా పదోన్నతి పొందాడు. టి. ఈశ్వరప్ప జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) నుండి పెనుకొండ డిపో నందు సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) గా పదోన్నతి పొందాడు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియచేసి వారు వారికొత్త పదవి లో కూడా రాణించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ డి. చంద్రాయుడు, లా ఆఫీసర్ యస్. చంద్రశేఖ ర్, ఏ. ఓ, లక్ష్మీ దేవి; యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు .

## తహసీల్దార్ కార్యాలయంలో నూతన టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ..

గార్లదిన్నె, డిసెంబర్ 22,ప్రభాత వార్త: గార్లదిన్నె మండల కేంద్రంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన టాయిలెట్ల నిర్మాణానికి గార్లదిన్నె టీడీపీ కన్వీనర్ పాండు భూమి పూజ నిర్వహించారు. పారిశుద్ధ్య సౌకర్యాల విస్తరణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. నూతన టాయిలెట్ల నిర్మాణంతో ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ హేమావతి, ఆర్డబ్ల్యూఎస్ మండల ఇంజనీర్ లక్ష్మన్న,విఆర్ఓ రవికాంత్ కార్యాలయ సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు..

## తహసీల్దార్ కార్యాలయంలో నూతన టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ..

గార్లదిన్నె, డిసెంబర్ 22,ప్రభాత వార్త: గార్లదిన్నె మండల కేంద్రంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన టాయిలెట్ల నిర్మాణానికి గార్లదిన్నె టీడీపీ కన్వీనర్ పాండు భూమి పూజ నిర్వహించారు. పారిశుద్ధ్య సౌకర్యాల విస్తరణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారు లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. నూతన టాయిలెట్ల నిర్మాణంతో ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ హేమావతి, ఆర్డబ్ల్యూఎస్ మండల ఇంజనీర్ లక్ష్మన్న,విఆర్ఓ రవికాంత్ కార్యాలయ సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు..



భూమి పూజ చేస్తున్న దృశ్యం

## పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయకండి !- సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున !



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

రాప్తాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రం నందు సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడకుండా 90 నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో విజయకుమరికి వినతి పత్రం మర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి నిరసన కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240 తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీకాంత్ మండల రాప్తాడు సహాయ కార్యదర్శి చలపతి రాజు కొల్లాయప్ప నాగరాజు శేషమ్మకార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన గని తూమాటి దొణప్ప జయంతి ఉత్సవాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు సాహితీ దిగ్గజం, పుట్టపర్తి సాయిబాబా చేత "ఉరవకొండ పండితుడు" అని పిలిపించుకున్న మేధావి తెలుగు విశ్వవిద్యాలయం మొట్టమొదటి ఉపకులపతిగా పనిచేసిన ఆచార్య తూమాటి దొణప్ప విజ్ఞాన గని అని వక్తలు కొనియాడారు. ఆచార్య తూమాటి దొణప్ప సాహిత్యం సమాలోచన శత జయంతి ఉత్సవ నేపథ్యం జాతీయ సదస్సు అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్ సెమినార్ హాల్లో ఆచార్య జి బాలసుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సీనియర్ ఆచార్యులు ఆచార్య జి బాలసుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ తెలుగు సాహిత్యం పై గొప్ప ప్రభావం చూపిన ప్రతిభావంతుడు దొణప్ప అని ప్రసంగించారు. గౌరవ అతిథిగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూజారి పద్మశ్రీ, ఆచార్య తూమాటి దొణప్ప కుమారుడు తూమాటి సుధాకర్, పగడాల చంద్రశేఖర్, ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ బి హేమమాలిని, డాక్టర్ అంకె శ్రీనివాసులు, తెలుగు శాఖ అధ్యాపకులు జి మాధవి లత, డాక్టర్ జ్యోష్న, డాక్టర్ అంజన్ రెడ్డి, డాక్టర్ నానీలు నాగేంద్ర, డాక్టర్ బత్తల అశోక్ కుమార్, డాక్టర్ జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆచార్యులు ఆచార్య వి.రెడ్డిపల్లి, ఎ.ఓబులపతి, దాసన్న, కృష్ణమూర్తి, టీవీ రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థులు భారతి, నాగరాజు, అరుణ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం రద్దు పట్ల నిరసన



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

పెద్దవడుగూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంరద్దు చేయడం పట్ల సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ సీనీయర్ నాయకులు వై.సూర్యనారా యణరెడ్డి, వడగూరు నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకటరా ముడుయాదవ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మిషన్ అజీవిక గ్రామీణ్" అనే కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం తెచ్చి ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ, రాష్ట్రాలపై భారం పడే విదంగా చర్యలకు పూనుకుంటోందన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదని, వేతనాలు పెరుగుదల, పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240 రూపాయలకు తగ్గించడం జరిగిం దన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు, ఏఐటియుసి మండల కార్యదర్శి హుస్సేన్‌పీరా, సిపిఐ నాయకులు రంగనాయకులు, నారాయణస్వామి, ఆదినారాయణరెడ్డి, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగేంద్ర, బోయనాగరాజు, కిరణ్, మహేష్ రెడ్డి, రామాంజి, గిరి, నారాయణస్వామి, రామకృష్ణ, సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై సిపిఎం నిరసన



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

పెద్దవడుగూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పట్ల సిపిఎం పార్టీ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు సుధీర్‌రెడ్డి, మస్తాన్‌లు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మిషన్ అజీవిక గ్రామీణ్" గా మార్చడం సరికాదన్నారు. 2005లో ప్రారంభించి కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి రద్దు చేయాలని చూడడం సరికాదని వారు పేర్కొన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మండల నాయకులు వన్నూరువలి, జనార్ధన్, సిఐటియు నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబుకు ఘన సన్మానం.



తెదేపా మండల కన్వీనర్ కు సత్కరిస్తున్న మండల బిజెపి నాయకులు,

నల్లచెరువు డిసెంబర్ : 22 , ప్రభాత వార్త, నల్లచెరువు మండల కేంద్రం లోని బిజెపి కూటమి నాయకులు తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబుకు రెండవసారి తెదేపా మండల కన్వీనర్‌గా నియమితులు కావడంతో సోమవారం బిజెపి పార్టీ కార్యాలయం నందు. సగౌరవంగా ఆహ్వానం పలికి బిజెపి జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు జెరిపిటి శంకర, ఆధ్వర్య ంలో మండల నాయకులుతో కలిసి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తెదేపా మండల కన్వీనర్ బాధ్యతలను చేపట్టానని రాష్ట్ర ప్రభుత్వం కూటమి నాయకుల గ్రామ ప్రజలకు ప్రజల సమస్యలపై పోరాడుతానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వెంకటరమణ , ఇందు కూరు బయ్యా రెడ్డి. రవికుమార్ టిడిపి నాయకులు గిలీట్ వెంకటరమణ, ,ఉమాపతి నాయుడు, రమణ, ఉత్తప్ప ,పాల్గొనడం పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమానికి మండల ప్రజలకు ఆహ్వాన పత్రికలను అందజేసిన ఆర్ఎస్ఎస్ కమిటీ సభ్యులు



ప్రతిఏటా సీతారాముల కళ్యాణం జరిపించే పడచూరి రామనాథం దంపతులకు ఆహ్వానం అందజేసిన ఆర్ఎస్ఎస్ సమితి,

నల్లచెరువు డిసెంబర్ 22 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని సోమ వారం ఆర్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో హిందూ మత ధర్మాన్ని ప్రసంగిం చేందుకు శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి మహాస్వామి గారు (శృంగేరి విరుపాక్ష మంటం పరంపర) 24 12 2025, బుధవారం ఉదయం 10 గంటలకు హాజరవుతారని. హిందూ సమ్మేళన సమితి నల్లచెరువు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆర్ఎస్ఎస్, 1925,లో ప్రారంభడి 100, సంవత్సరాలు పూర్తి ఘన విజయ గాధలను గుర్తు చేసుకోవడానికి హిందూ సమాజం పట్ల గౌరవ భావం ఏకాగ్రత భావం స్వధర్మం పట్ల అంకిత భావం వంటి వాటిని వికసింప చేసేందుకు మండలంలో ఉన్నటువంటి హిందూ వులు ప్రతి ఒక్కరు పాల్గొని బాగా స్వామ్యాన్ని కోరుకుంటూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతూ అందరూ ఆహ్వానితులే వేదిక కేపూలకుంట రోడ్డు గీతా మందిరం నందు అందరూ హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంఘం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నల్లచెరువు.

## పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయకండి !- సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున !

రాప్తాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రం నందు సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడకుండా 90 నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో విజయకుమరికి వినతి పత్రం మర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి నిరసన కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240 తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

## ఉపాధిహామీ చట్టం మార్పు పేదలకు తీరని శాపం

### - సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్





ధర్నా చేస్తున్న సిపిఐ నేతలు





తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టం మార్పు చేసి పేదలకు తీరని శాపం పెట్టిందని సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ ఘర్, మిషన్ అజివిక గ్రామీణ్ అనే కొత్తబిల్లును తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు అన్యాయం చేస్తూ రాష్ట్రాలపై భారం పడే విధంగా చర్యలకు పూనుకోవడాన్ని నిరసిస్తూ సిపిఐ మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోఓ సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు ఓబులపతి, మునిస్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని, యుపిఎ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్నిరద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి కూలీలకు వేతనాలు పెరుగుదుల, పనిదినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240కి తగ్గించడం జరిగిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతన ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి మహా త్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు శేషారెడ్డికి ఏపిఓ భాగ్యలక్ష్మికి వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కారిర్మక సంఘం సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు చేనేత మధు, చికెన్ బాషా, సిపిఐ నాయా కులు వెంకటరెడ్డి, నారప్ప, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, మధురెడ్డి, రవిరె డ్డి, రామాంజినేయులు, హరి, రమణయ్య, నారాయణస్వామి, వీరనాగప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గోవిందంపల్లి పంచాయితీని విడగొట్టకండి



ఎంపీడిఓకు వినతి పత్రం అందజేస్తున్న పంచాయితీ సభ్యులు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 22 ప్రభాతవార్త

గోవిందంపల్లి పంచాయితీని విడగొట్టకండి ప్రస్తుతం ఎలా ఉంటే అలాగే కొనసాగించాలని సోమవారం బుక్కరాయసముద్రం గోవిందపంపల్లి పంచాయితీ సర్పంచు అంకె రాముల మ్మ, తో పాటు పంచాయితీ పరిదిలోని గోవందంపల్లి,బోయకొట్టాల,భద్రంపల్లి గ్రామస్తులు ఎంపీడిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగ అంకె ముసలన్న మాట్లడుతూ గతంలో గోవిందపల్లి పంచాయితీలో గోవిందంపల్లి,బోయకొట్టాల,భద్రంపల్లి గ్రామాలు ఎండేవి ఈ మద్య కాలంలో ఈ పంచాయితీలోకి రాఘవేంద్ర కాలనిని చేర్చడం జరిగింది.పంచాయితీ పెద్దది కావడంతో ప్రస్తుతం త్వొరలో జరగబోయే పంచాయితీ ఎన్నిలను దృష్టిలో పెట్టుకొని కొందరు స్వార్థపరులు పంచామితీని వడగొట్టాలని కొత్తపంచాయితీగా రాఘవేంద్ర కాలని,భద్రంపల్లి గ్రామాన్ని కలిపి ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు చేయాలని ప్రజల అనుమతులు లేకుండ పంచాయితీ తీర్మాణం లేకుండ ప్రత్యేక పంచాయితీ కావాలని ఎంపీడిఓకు వినతి పత్రం అందజేయడం సరైయింది కాదని ప్రజల నిర్ణాయాలను గౌరవించాలని లేని పక్షంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టరన దృష్ఠికి తీసుకపోతామని గ్రామస్తులు తెలిపారు.

## డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించకపోతే డప్పుల మోత మోయిస్తాం



మాట్లడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప

బుక్కరాయసముద్రం, డిశంబర్ 22 ప్రభాతవార్త

డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించకుంటే డప్పుల మోత మోయిస్తాంని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎ.పి డప్పు కళాకా రుల సంఘం మూడవ మహా సభలు నిర్వహించారు.జిల్లాలోని 20 మండలాలనుండి 620 మంది కళాకారులు పాల్గొని డప్పులతో గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రాంగణంవరకు ర్యాలీగా వచ్చి సమివేశం ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగ ఓ నల్లప్ప మాట్లడుతూ సమాజంలో ఏ వాయిద్య పరికరాలు లేని కాలంలో జంతు చర్మం ద్వారా డప్పులు తయారుచేసి సమాజాన్ని మేల్కొల్పిన మొదటి వ్యక్తి డప్పుకళాకారుడు.పాలకులు డప్పుతరువాత వచ్చిన అనేక వాయిద్యం పరికరాలకు గుర్తింపు నిచ్చిన డప్పుకళకు సంబందించిన గుర్తింపు ఇవ్వడానికి పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.డప్పుకళాకారులకు డ్రమ్స్,గజ్జేలు, అర్హులైనవారందరికి పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు.పెన్షన్ ఇవ్వక 18 నెలలు కావస్తుంది.వాటితోపాటు ఇంటి స్థలాలు ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కళాకారుల రాష్ట్ర కమిటీ సభ్యులు ఉరుముల ఒన్నూరప్ప,వెంకటేష్,జిల్లి నాయకులు జీవరాజా,కాటికాపర్లసంఘం రాష్ట్ర నాయకులు జంగిలి రమేష్,జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర,ఎర్రకొండప్ప, సుధాఖర్,సాకే కుళ్ళాయప్ప తదితిరులు పాల్గొన్నారు.

## లా నేస్తం పథకం అమలుఅయ్యే విధంగా చూడండి

### - అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్, ఐ.ఎల్.ఏ., ఐ.ఏ.ఎల్., బి.ఎల్.ఎఫ్., ఐ.ఎల్.పి., న్యాయవాద సంఘాల, ప్రజా సంఘాలు మద్దతుతో 22.12.2025 సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక కోర్ట్ రోడ్డు నుంచి కలెక్టరేట్ అనంతపురం వరకు జూనియర్ న్యాయవాదులకు లానేస్తం పథకాన్ని తక్షణమే అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జూనియర్ న్యాయవాదులకు నెలకు 5000 చొప్పున మూడు సంవత్సరాల పాటు జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం అనే పథకం ద్వారా ఆర్థిక సహకారం అందించడాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యక్షులు రంగనాయకులు, సాకే నరేష్ బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్, సాకే శ్రీనివాసులు కోకన్వీనర్, బహుజన లాయర్స్ ఫోరం అధ్యక్షులు బి.నారాయణప్ప మరియు ప్రజా సంఘాలు జేఏసీ కన్వీనర్ సాకే హరి, ముస్లిం మైనార్టీ నాయకులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎం.డి ఇమామ్ భాష, వివిధ ప్రజా సంఘాలు, మేధావి సంఘాలు అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులైన ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణప్ప, ట్రెజరర్ పి.హజీస్, సచ్చిపోయిన కార్యవర్గ సభ్యులు రమేష్, లక్ష్మణ్, శివకుమార్ ఎస్కే యూనివర్సిటీ విజయనగరం లా కాలేజ్ స్టూడెంట్స్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గణిత శాస్త్రం నేర్చుకోవడానికి చాలా సులువుగా ఉంటుంది. భారతదేశంలో గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జరుపుకుంటాము. అదేవిధంగా జాతీయ గణిత దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మార్చి 14న అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని కూడా జరుపుకుంటారు. గణితం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి శ్రీనివాస రామానుజన్ వంటి వారు కృషిని స్మరించుకోవడానికి, విద్యార్థులలో గణిత పై ఆసక్తి పెంచడానికి నిర్వహిస్తున్నామన్నారు.

06ATP27_06ATP27.qxd 22-12-2025 PM 10:25 Page 1



## నిద్రగట్ట లో భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ

అమరాపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త



సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలో నిద్రగట్ట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ గ్రామాలలో చిన్న సన్న కారు రైతులకు 2024వ సంవత్సరం జూన్ 15వ తేదీ వరకు రిజిస్టర్ కానీ భూముల యొక్క అగ్రిమెంట్ మీద గాని, సాదా బైనామా మీద కనుగోలు చేసిన డాక్యుమెంట్లను క్రమబద్ధీకరణ చేయుటకు గ్రామసభను తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ లోకేష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న సన్నకారు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. చిన్న సన్న కారు రైతులు 2.25 ఎకరాల తరి, 2.50 మెట్ట భూమి కలిగిన వారు పైన తెలిపిన రైతులు వారి యొక్క భూమిలో సాగు చేసుకుంటూ రిజిస్టర్ కానీ అగ్రిమెంట్ పత్రాలపై పైతెలిపిన తేదీలోపు కనుగోలు చేసి ఉండాలన్నారు. పై తెలిపిన రైతులు తమ డాక్యుమెంట్లను క్రమబద్ధీకరణ కోసం ఫారం ఎక్స్ దరఖాస్తులను మీ సేవా ద్వారా గ్రామ సచివాలయం ద్వారా కానీ దాఖలు చేసుకోవడానికి జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సదరు ఉత్తర్వులు గ్రామీణ ప్రాంతంలోని పట్టా భూములు కలిగిన రైతులకు మాత్రమే వర్తిస్తాయి. ప్రభుత్వ భూములు అసైన్మెంట్ భూములకు ఈ ఉత్తర్వులు వర్తించవని ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని సన్నా చిన్నకార రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ రెవిన్యూ అధికారుల ద్వారా గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఆర్ ఐ విన్సెంట్ పాల్, స్థానిక సర్పంచ్ రాధ లోకేష్ మరియు గ్రామ రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## నూతన్ ఎస్ఐలు బాధ్యతల స్వీకరణ

ధర్మవరం టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త





బాధ్యతలు చేపట్టిన వన్ టౌన్ నూతన ఎస్ఐ ఏ.ఉమాదేవి, బాధ్యతలు చేపట్టిన టూ టౌన్ నూతన ఎస్ఐ కే వీరేష్

ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లలో నూతన ఎస్ఐలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ధర్మవరం వన్ టౌన్ పోలీస్టేషన్‌లో నూతన ఎస్ఐఏ ఉమాదేవి బాధ్యతలు స్వీకరించారు. గోరంట్ల పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. సీఐనాగేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతామని ఎస్ఐ తెలిపారు. అదే విధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐ కే వీరేష్ బాధ్యతలు స్వీకరించారు. రొళ్ల పోలీస్టేషన్ లో ఎస్ఐగా ఉన్న వీరేష్ ధర్మవరం టూ టౌన్ పోలీసే స్టేషన్ కు బదిలీపై వచ్చారు. టూ టౌన్ సీఐ రెడ్డెప్పను ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన గుండుమల విద్యార్థులు...



విద్యార్థులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ చంద్రప్ప, ఉపాధ్యాయులు

మడకశిర టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె,గుండుమల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని పదవ తరగతి విద్యార్థులు చరణ్,,తేజస్వినిలకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ప్లాస్టిక్ రహిత వ్యవసాయ వ్యర్థాలతో బయో డీ గ్రేడబులు తయారుచేసి ప్లాస్టిక్ ఏల నియంత్రించవచ్చని చక్కగా వివరించినట్లు తెలిపారు. సోమవారం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పంచాయతీ మాజీ సర్పంచ్ పాఠశాల కమిటీ చైర్మన్ రంగనాథ్ విద్యార్థులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సుకన్య.చంద్రమోహన్ రెడ్డి.ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ గా గౌతమి బాధ్యత స్వీకరణ



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

రొళ్ల డిసెంబర్22 ప్రభాతవార్త

మండల ఎస్ఐగా గౌతమి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వీరేష్ ఇటీవల బదిలీ కాగా ఆయన స్థానంలో గౌతమి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయే నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలనీ మండల ప్రజలకు సూచించారు. స్థానిక పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో బోల్తాముగ్గురికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త





ప్రమాదంలో గాయపడిన పూల రమేష్, ప్రమాదంలో గాయపడిన లిఖిత

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల కేంద్రమైన బత్తలపల్లిలో సోమవారం ఆటో బోల్తా పడిన ప్రమాదంలో తండ్రి, కూతురు కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ప్రత్యక్షసాక్షులు తెలిపిన సమాచారం మేరకు వివరాలుఇలాఉన్నాయి. మండలంలోని రాఘవంపల్లి గ్రామానికి చెందిన పూలరమేష్ పదవతరగతి చదువుతున్న కుమార్తె లిఖిత. ఏడవ తరగతి చదువుతున్నకుమారుడుఈశ్వర్ను పాఠశాలలోవదిలేందుకు ఆటోలో బత్తలపల్లికి వస్తున్నాడు.బత్తలపల్లిలోని ఎస్టీకాలనీకి వెళ్లే దారిలో కుక్క అడ్డురావడంతో తప్పించే ప్రయత్నంలో ఆటోబోల్తా పడింది. ఈప్రమాదంలో ముగ్గురు తీవ్రంగాగాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆర్డీటి ఆసుపత్రికి తరలివచ్చారు. క్షతగాత్రులకు ఎలాంటి ప్రాణాపాయంలేదని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఈశ్వర్

## ఉచిత పశు వైద్య శిబిరం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 22 ప్రభాతవార్త:



రైతులకు మందులు అందజేస్తున్న దృశ్యం

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి ని పురస్కరించుకుని సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ న్యూజిలాండ్ ఆధ్వర్యంలో కొత్తచెరువు మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం విస్తృత స్థాయిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా 35 మంది రైతులకు చెందిన గేదెలు, ఎద్దులు, ఆవులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు పోషకాహార లోప నివారణ కోసం మిశ్రమ దాణా, మినరల్ మిక్సర్లు ఉచితంగా అందజేశారు. గేదెలకు గర్భకోశ సమస్యలు, పాల ఉత్పత్తి తగ్గుదల, పోషక లోపాలపై నిపుణులు ప్రత్యక్షంగా పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో పెంచుతున్న మేకలకు ప్రత్యేక రోగ నిర్ధారణ చేపట్టి, సుమారు 100మేకలకు నట్ల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. పశువులలో నట్ల కారణంగావచ్చే రోగాలు, రక్తహీనత, బరువుతగ్గుదల లాంటి సమస్యల పై శాస్త్రీయ అవగాహనకూడా కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సహాయసంచాలకులు కొత్తచెరువు డాక్టర్ పి.మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూరైతుల ఆర్థికబలం పశువుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుంది. గ్రామీణ స్థాయిలో ఇలాంటి వైద్య శిబిరాలు ఎక్కువ నిర్వహిస్తే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది" అని తెలిపారు. ఈ శిబిరంలో ఎల్ఎస్ఏ జాఫర్, ఏ హెచ్ ఏ సీనా, గోపాలమిత్రలు చంద్ర, బాబుకు వినోద్ పాల్గొన్నారు.

## ఈనెల 28 న సత్యసాయి జిల్లా లో జరిగే యాదవుల మహా సభను విజయ వంతం చేయండి.

**హక్కుల సాధనకై గళం విప్పుదాంజిల్లా యాదవ సంఘం నాయకులు.**



సభలో మాట్లాడుతున్న యాదవ సంఘం అధ్యక్షుడు

మడకశిర డిసెంబర్ 22 ప్రభాత వార్త:

చేయి చేయి కలుపుదాం యాదవుల ఐక్యత ను చాటుతూ మన హక్కుల కోసం మన గలం ఇప్పుదామంటూ సత్య సాయి జిల్లా యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలోని యాదవకుల భాందవులైన ముఖ్య నాయకులతో స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంత భవనం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం నాయకులు లక్ష్మీ నరసప్ప యాదవ్, ఉమాపతి యాదవ్, జిల్లా బిసి సంఘాల అధ్యక్షులు శ్రీరాములు యాదవ్ లు హాజరై మాట్లాడుతూ యాదవ గొల్ల కులస్తులందరూ ఐకమత్యంతో మన ఐక్యతను మనం చాటాలని ఈనెల 28న శ్రీ సత్య సాయి జిల్లా యాదవ మహాసభను విజయవంతం చేయాలని తెలియజేశారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో దాదాపు 5 లక్షల మంది పైచిలుకు ఉన్న యాదవ కులప్రజలను ప్రభుత్వాలు విస్మరించాయిని అందుకోసం తామంతా ఐక్యతను చాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క యాదవ కుల బాంధవులు మహాసభకు తరలిరావాలని మన డిమాండ్లను మన హక్కులను మనకు రావాల్సిన రాజకీయ వాటాను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్దామని తెలియజేశారు. జిల్లాలో ఏ పార్టీలో కూడా యాదవులకు సముచిత స్థానం కల్పించకపోవడం కష్టపడి పార్టీలకు పనిచేస్తూ ఓటు బ్యాంకుగా ఉపయోగపడుతున్నామే తప్ప రాజకీయంగా పదవులను పొందలేకపోతున్నామని అన్నారు. జిల్లాలో జరుగు మహాసభకు ప్రతి యాదవ కుల బాంధవులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్, పెనుకొండ రంగస్వామి యాదవ్, స్థానిక లాయర్‌రాధాకృష్ణ యాదవ్, సన్న తిమ్మప్పయాదవ్, మాజీ జెడ్పిటిసి ముద్దనకుంటప్ప యాదవ్, సింగల్ విండ్ అధ్యక్షులు జయ రాములు యాదవ్, నాగరాజు యాదవ్, రామచంద్ర యాదవ్, జెకె ఈరన్న యాదవ్, టిడిపి మండల కన్వీనర్ సన్నమారప్ప యాదవ్, మాజీ సర్పంచ్ సుజాత రామన్న యాదవ్, కొమర పల్లె సర్పంచ్ చిక్కపయ్య యాదవ్, మల్లికార్జున యాదవ్, రామచంద్రప్ప యాదవ్, ఈర ముద్దప్ప యాదవ్, బాబు యాదవ్, గోవిందప్ప యాదవ్, టీచర్ రఘు యాదవ్, సిద్ధేశ్వర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, దేవరాజు యాదవ్, సన్నమారప్ప యాదవ్, మాజీ ఎంపీటీసీ చక్కరప్ప యాదవ్, నాగరాజు యాదవ్, తిప్పేస్వామి యాదవ్, తెలుగు యువత ఉపాధ్యక్షులు కాంత్ రాజ్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మంజునాథ్ యాదవ్ తదితర యాదవ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సవరణ పట్ల ధర్నా

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త




వామపక్షాలు ధర్నా చేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం పేదల హక్కులను హరించే విధంగా చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక గాంధీ చౌక్ వద్ద వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన విధానంతో కూలీలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని విమర్శించారు. కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని మోకాళ్లపై కూర్చుని నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి నిర్మల, సిపిఐ కార్యదర్శి రామదాసు, నాయకులు రాజు, రమేష్, నరసింహ, రేణుక, మల్లేష్, అశోక్, చందు, జయమ్మ, నవీన్, వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిఎస్ఐగా ప్రదీప్ రాజు బాధ్యతలు

రామగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



రామగిరి ఎస్ఐగా బాధ్యతలు చేపడుతున్న ప్రదీప్‌రాజు

రామగిరి మండల ఎస్ఐగా ప్రదీప్‌రాజు సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సుధాకర్ యాదవ్ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు. దీంతో అగళిలో పిఎస్ఐగా పని చేస్తున్న ఇక్కడికి బదిలీపై వచ్చి ఎస్ఐగా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతల కోసం ప్రత్యేక నిఘా ఉంచుతామని మట్కా, పేకాట, గుట్కా, గంజాయి తదితర అసాంఘీక కార్యక్రమాలపై నిఘా ఉంచి పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా సహకరించానలి కోరారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పరిగి, డిసెంబర్,22(ప్రభాత వార్త ):



మండల పరిధిలోని సిరికోలం గ్రామానికి చెందిన వెంకటరమణప్ప(38) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ, అదేవిధంగా పెళ్లి కాలేదని మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది సోమవారం తన గృహంలో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకొన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

← వెంకటరమణప్ప (ఫైల్‌ఫోటో)

## మా పల్లెలను విభజించండి... కొత్త పంచాయతీగా మార్చండి

-కొత్త పంచాయతీ విభజన కోసం...ఆ నాలుగు గ్రామాల ప్రజలు ఎంపిడిఒకు వినతి



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

గోరంట్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త

బూదిలి పంచాయతీ కేంద్రానికి మా గ్రామాల నుంచి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని జనాభా రీత్యా మా నాలుగు గ్రామాలు కొత్త పంచాయతీకి ఎలిజిబుల్ అవుతాయని బైబర్గేషన్ ద్వారా విభజించి మాకు న్యాయం చేయాలంటూ గొల్లపల్లి, చిన్నారపల్లి, గంగాదేవిపల్లి, కాగానపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం ఎంపిడిఒ కమలాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గొల్లపల్లి, చిన్నారపల్లి, గంగాదేవిపల్లి, కాగానపల్లి ఈ నాలుగు గ్రామాలు కూడా బూదిలి పంచాయతీ పరిధిలోనే ఉన్నాయని, ఈ గ్రామాలలో జనాభా పెరిగినందున అదేవిధంగా ఓటర్ల సంఖ్య కూడా ఎక్కువ ఉన్నందున ఈ నాలుగు గ్రామాలకు కూడా కొత్త గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని ఆ గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం మండల ఎంపిడిఒ కమలాబాయికి లిఖితపూర్వక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలమైన మేము బూదిలి వెళ్లడానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందని, ఈ గ్రామల ప్రజలు బూదిలి కేంద్రానికి వెళ్లడానికి రవాణా సౌకర్యం లేదని, ప్రధాన రహదారిపై ఉన్న చిత్రావతి వంతెన సరిగా లేనందున వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని, వర్షం వస్తే దాటడానికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. చిత్రావతి నది వద్ద ఏదైనా ఇబ్బంది జరిగితే గోరంట్ల మీదుగా వెళ్ళవలసి ఉంటుందన్నారు. ప్రధానంగా సచివాలయానికి రవాణా సౌకర్యం లేనందున వృద్ధులు నడచి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ నాలుగు గ్రామాల్లో కలిపి 1,800 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రస్తుతం బూదిలి గ్రామపంచాయతీ గోరంట్ల మండలంలోనే అతి పెద్దదని, ఈ పంచాయతీ ఎక్కువ గ్రామాలు కలిగి ఉన్నందున మా గ్రామాలు చిత్రావతి వంతెన ఇటువైపు ఉన్నందున ఈ గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం శూన్యంగా మారిందన్నారు. ఇప్పటికైనా ఈ నాలుగు గ్రామాల ప్రజల యొక్క అభ్యర్థన మేరకు అధికారులు స్పందించి ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మాకు నూతన పంచాయతీ ఏర్పడేలాగా కృషి చేయాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి బయపరెడ్డి, గంగాదేవిపల్లి అంజిరెడ్డి, కొరియర్ రమేష్, ఆదినారాయణ, వెంకటేష్, బెస్త పుల్లయ్య, అంజి, ఆనంద్, మహేష్, ఆంజనేయులు, శంకరప్ప, నరేంద్రకుమార్, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం సరికాదు

-సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుంతకల్లు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, కొత్త చట్టాన్ని తీసుకురావడం సరికాదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉపాధి కూలీల కడుపు కొట్టే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో 100 రోజులు పని కల్పించి కేంద్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించే విధంగా సంస్కరణలు ఉండేవన్నారు. ప్రస్తుతం 40 శాతం ఉపాధి వేతనాలు రాష్ట్రాలే చెల్లించాలనడం సమంజసం కాదన్నారు. అసలే అప్పుల పాలైన రాష్ట్రాలు వేతనాలు ఎలా చెల్లిస్తాయని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 200 రోజులు పనులు కల్పించి, కేంద్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, నాయకులు రాందాస్, షేక్షావలి, బాషా, విశ్వనాథ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం మార్పుపై కలెక్టరేట్ ముందు ధర్నా

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు



పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఉపాధి హామీ చట్టంలో మార్పులను నిరసిస్తూ పుట్టపర్తిలో సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ పేదలకు జీవన విధానాన్ని పూర్తి గా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్) బిల్లును నిరసిస్తూ కేంద్ర వ్యతిరేక విధానాల పట్ల నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎండగట్టారు. కొత్త బిల్లుతో జరిగే అనర్థాలు హక్కు నుంచి భిక్షగా పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలనే ఖచ్చితబద్ధమైన హక్కుఖిను రద్దు చేసి, స్కీమ్ గా పరిమితం చేయడం ద్వారా కేంద్రం పేదలను వంచిస్తోందని వాపోయారు. గతంలో వేతనాలు 100 శాతం కేంద్రమే భరించేదని, ఇప్పుడు రాష్ట్రాలపై 40 శాతం భారం వేయడం వల్ల ఏపీకి సుమారు రూ. 5,000 కోట్ల నిధులు తగ్గి, పథకం అటకెక్కే ప్రమాదం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు పేదలకి నిధులు, సంక్షేమ పథకాలు కోత విధించాలని చూస్తారని ఈ వంకతో అసలు రాష్ట్రంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రారని దీంతో ఉపాధి కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల బతుకుదెరువును దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, జంగాలపల్లి పెద్దన్న, జీ.ఎల్. నరసింహులు, ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్ల అంజి, సిపిఎం నాయకులు సాకే వెంకటేష్, పైపల్లి గంగాధర, బాబ్జన్, అంకె ముత్యాలు, నాగరాజు, శ్రావణి, షబానా, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కూలీలకు అన్యాయం చేస్తున్న కేంద్రం

-మండల తహశీల్దార్ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం ధర్నా

ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తెచ్చి ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తూ రాష్ట్రాలపై భారం పడేలా చేస్తోందని సీపీఐ, సీపీఎం పార్టీలు మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ గది ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి, సీపీఐ సీనియర్ నాయకులు డి.సుల్తాన్, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.హసేన్‌బాషా మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అని, మహాత్మాగాంధీ స్థానంలో జీరాంజీ పేరుతో నూతన బిల్లు తీసుకురావడంవల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. కొత్త బిల్లువల్ల ఉపాధికూలీలకు ఒరిగేదేమీ లేదన్నారు. వేతనాల పెరుగుదల, పనిదినాల పెంపు సర్వంగా లేకపోవడం, సగటువేతనం 240 రూపాయలకి తగ్గించడం, ఉపాధి కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందన్నారు. చట్టం పదంవాడకుండా పథకం అనేపదం వాడడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినపుడు కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు 10శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోదీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రతి ఏడాది రాష్ట్రాల్లో ఉపాధిహామీకు 10వేలకోట్ల రూపాయల బడ్జెట్‌అవసరం ఉంటుందని వాపోయారు. కేంద్రం చేస్తున్న మోసపూరిత కుట్రను వ్యతిరేకి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, మల్లికార్జున, సీపీఎం మండల కమిటీ సభ్యులు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువత మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి

**నేటి యువత ఆలోచనలను కుటుంబ పెద్దలు గౌరవించాలి.**

**బిసివి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ..**



పవన్ సాయినీ పరామర్శిస్తున్న శివరామకృష్ణ.

పెనుకొండ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

ఈ దేశంలో నేటి బాలలే రేపటి పౌరులు, రేపటి పౌరులే ఒక బాధ్యతాయుత సమాజ నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కాబోతున్న నేటి యువత,సామాజికంగా, శాస్త్ర సాంకేతిక పరంగా, ఆర్థికపరంగా, మరియు జీవన విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నేటి యువత వారి ఆలోచనలను ఆచరణలో పెట్టే క్రమంలో అనేక మానసిక ఒత్తిళ్లు ఎదుర్కొంటూ వారి ఆలోచన విధానాలను పెద్దలకు చెప్పే ధైర్యం లేక 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు లోపు యువత ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు నేడు మనం గమనిస్తున్నాం అని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. పెనుగొండ ఎస్సీ కాలనీ సంబంధించిన పవన్ సాయి అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినాడనే విషయం తెలుసుకున్న శివరామకృష్ణ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో చేర్పించి మెరుగైన చికిత్స అందించే విధంగా సంఘటన జరిగిన రాత్రి పదిన్నర పైన హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి సూపరింటెండెంట్ ఆదేశాలు మేరకు పవన్ సాయి కు మెరుగైన చికిత్స అందించి డాక్టర్స్ పవన్ సాయి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. సోమవారం అనంతపురం జనరల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పెనుగొండ పవన్ సాయిను హాస్పిటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి తో పాటు శివరామకృష్ణ వెళ్లి ఆరోగ్య పరిస్థితి చికిత్స వివరాలను తెలుసుకొని ఆరోగ్యం నిలకడగా ఉన్నదని కుటుంబ సభ్యులకు తెలిపి ధైర్యం ధైర్యంగా ఉండాలని తెలిపారు. డాక్టర్ మల్లేశ్వరి పవన్ సాయికు మెరుగైన చికిత్స అందించాలని అక్కడున్న డాక్టర్లకు సూచించడం జరిగినది. నేటి యువత వారి ఆలోచన విధానాలు కుటుంబ పెద్దలతో చర్చించి ఎదుర్కొంటున్న సమస్యలు, ఆలోచన విధానాలు చదువుల విషయంలోను చదువుకుంటున్న కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలును పరిష్కరించుకోవాలి కానీ ఆత్మహత్యలు పరిష్కారం కాదు అని తెలిపారు. ఆత్మహత్యలు చేసుకోవడం ద్వారా ఆ కుటుంబానికి జీవితాంతం దుఃఖం మిగులుస్తారు తప్ప ఆనందం కాదు అనే విషయం నేటి యువత గ్రహించాలి ఆత్మహత్య అనే ఆలోచన ముందు ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని నేటి యువత ఆలోచన చేయాలని కోపం వచ్చినప్పుడు మనసుతో పోరాడు మనిషితో కాదు సమస్య వచ్చినప్పుడు కాలంతో పోరాడు కన్నీటితో కాదు అనే బుద్ధ భగవాన్ ని ఆలోచన విధానాలతో నేటితరం ముందుకు కొనసాగాలని శివరామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పవన్, పెనుకొండ మండలం మీడియా ఇన్ ఛార్జ్ రాజశేఖర్, రాజులు, అమర్, పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచలో విద్యార్థులు రాణించాలి..!



రిషి పాఠశాలలో ఏఐ ఎగ్జిబిషన్ దృశ్యం

ధర్మవరం రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేయడమే మా ధ్యేయమని డీన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయంలో నిన్న డిజిటల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేక మంది అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ వంటి విభాగాల్లో రూపొందించిన ప్రాజెక్టులను ఆత్మవిశ్వాసంతో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక విద్య భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని మరియు వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పిల్లలను తయారు చేయడంతో పాటు భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా తయారు చేయడమే మా ధ్యేయం అని ఇందుకు అవసరమైన మూలాలను ఇప్పటినుంచే మా పాఠశాల యందు వేయడం జరుగుతుంది అని తెలిపారు. హెడ్ మాస్టర్ కరణ్ స్వరూపా సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి డిజిటల్ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఈఓ రవీంద్ర ,వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏవో రంగారెడ్డి లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ఎం టీచర్ల సమస్యలపై రాజీలేని పోరు

### విజయవాడలో రాష్ట్రస్థాయి ఆత్మగౌరవ దీక్ష



విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సిఆర్ఎం టీచర్లు

**బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

విద్యా శాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల సమస్యలమీద రాజీలేని పోరాటం చేస్తున్నట్లు ఏపీ సిఆర్ఎం టీచర్ల యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు జి.వెంకటరమణ తెలిపారు.సమస్యల మీద యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విజయవాడ ధర్నాచౌక్ నందు రాష్ట్ర స్థాయి ఆత్మ గౌరవ దీక్షలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి పెద్ద ఎత్తున సిఆర్ఎం టీచర్లు హాజరయ్యారు.



ఆత్మగౌరవ దీక్షలకు హాజరైన ఉమ్మడి జిల్లా సి ఆర్ ఎం యూనియన్ నాయకులు

ముందుగా శోభన్ బాబు విగ్రహ సర్కిల్ నుండి ధర్నాచౌక్ దాకా అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల నుండి కాక రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరైన వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు జి వి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ అర్హతలు ఉన్న మా ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని,అమలు కాలేని పక్షంలో హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు.గత ఆరు సంవత్సరాలుగా ఏ మాత్రం జీతాల పెంపు లేదని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగాను,సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వం నూతనంగా అమలు చేయాలనుకున్న ఏ,బి క్లస్టర్ అమలు విధానం రద్దు చేయాలన్నారు. సరైన జాబ్ చార్ట్ అమలు చేయడతోపాటు పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.అకాల ,ప్రమాదాలతో మరణించిన వారికి రూ.15 లక్షల పరిహారాన్ని అందించాలని ,కుటుంబ సభ్యులలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. డియస్సి నియామకాల్లో వేయిటేజీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయి శ్రీనివాసరావు, చిరంజీవి,యన్జిఓ సంఘము తదితర సంఘాల ప్రతినిధులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత పురం,శ్రీ సత్యసాయిజిల్లాల ఫోరంఅధ్యక్షులు శంకర నారాయణ, బాబుజాన్, సీనియర్ నాయకులు ప్రభాకర్, రామాంజనేయరెడ్డి, బ్రహ్మయ్య, రమణ, మూర్తి,భాస్కర్,ఓబులరాయ,మనోహర్, మహేష్, రమేశ్, లక్ష్మి, గాయత్రి, సుకన్య, తిమ్మరాజమ్మ,రిజ్వాన లతోపాటు పలువురు హాజరయ్యారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

### -పథకానికి గాంధీ పేరు తొలగించడం సరికాదు

**గుంతకల్లు, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



తహాశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, సిపిఐ జిల్లా నాయకులు వీరభద్ర స్వామి, మండల కార్యదర్శి రాము రాయల్ పేర్కొన్నారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గమన్నారు. రాష్ట్రాలపై భారంపడే విధంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులు చెల్లించేలా ఉండిదన్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 40 శాతం రాష్ట్రాలపై భారం మోపడం సమంజసం కాదన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీల కడుపు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలు పథకాన్ని ఎత్తేసేలా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి 200 రోజులు పని దినాలు కల్పించి, రాష్ట్రాలపై భారం పడకుండా చూడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, వెంకట్‌నాయక్, సిపిఐ మండల కమిటీ సభ్యులు ఉమర్, బాష, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా సౌకర్యం లేని గ్రామాలలో పల్స్ పోలియో

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బ్రహ్మసముద్రం మండలంలోని పాల వెంకటాపురం పరిధిలోని జింకల దొడ్డి గ్రామంలో రవాణా సౌకర్యం లేని ప్రాంతంలో ఐదేళ్లలోపు చిన్నారులకు కళ్యాణదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్, వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ



జింకల దొడ్డిలో పల్స్ పోలియో వేస్తున్న డాక్టర్ రాజేష్ కుమార్

ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి రవాణా సౌకర్యాలు లేకపోయి నా పిల్లలు పోలియో బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క వైద్యాధికారులపైన ఉందన్నారు ప్రజలఆరోగ్యమే డాక్టర్ల ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్‌రాణి ఎస్తేర్, పీహెచ్ఎన్ ఆదిబయమ్మ, హెల్త్అసిస్టెంట్‌జాన్సన్, ఆశా వర్కర్ చాముండి పాల్గొన్నారు.

## 24న ఉరవకొండలో జిల్లా రేషన్ డీలర్ల సమావేశం

### -సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బండయ్య

**ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త**

ఈనెల 24వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని లత్తవరం రోడ్డులోని తొగటవీర క్షత్రీయ కళ్యాణ మండపంలో (చౌడేశ్వరి కళ్యాణ మండపం) జిల్లా రేషన్ డీలర్ల సమావేశం జరుగుతుందని సదరు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బండయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ తరలిరావాలని ఆయన కోరారు.

## పూర్తి శ్రద్ధతో సమస్యలు పరిష్కరించండిజిల్లా

### - కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్ ), డిసెంబరు 22, ప్రభాతవార్త**



వికలాంగుల వద్దకే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలపై శ్రద్ధ పెట్టి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఎం.మౌర్య భరద్వాజ్, డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి 330 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నడవలేని వారి వద్దకే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి తమ సమస్యల పరిష్కారానికి అర్జీ సమర్పించడానికి వికలాంగులు, నడవలేని వారి వద్దకు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. నల్లమాడ మండలం నల్లసింగయ్యగారి పల్లికి చెందిన ఎం కృష్ణప్ప (55), హిందూపూర్ పట్టణానికి చెందిన సంజీవ (45) ల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అదేవిధంగా వీల్ చైర్లు లేని వికలాంగులకు తక్షణమే వీల్ చైర్ లను మంజూరు చేసి ఇవ్వాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధికారి అర్చనను కలెక్టర్ ఆదేశించారు. వికలాంగత్వానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ డా. మధుసూదన్ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరే స్వయంగా వికలాంగుల వద్దకు వచ్చి సమస్యలు విని పరిష్కారం చూపడంతో వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పిజిఆర్ఎస్ హాలులోకి వచ్చిన దరఖాస్తుదారులు నిలబడకుండా కూర్చొని ఉండేందుకు కుర్చీలను కూడా కలెక్టర్ ఏర్పాటు చేయించారు. దీనిపై అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## ఉపాధి హామీలో... మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలి

### -కేంద్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించిన...పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు

**గోరంట్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు (ఫైల్‌ఫోటో)

జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును కొనసాగించాలని పెనుకొండ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వలసలను నివారించడానికి యూపీఏ ప్రభుత్వం అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రఘువీరారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2వ తేదీన ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేసి దేశ ప్రజలకు కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి వచ్చిన నరేంద్రమోడీ ఆర్ఎస్ఎస్ ప్రలోభాలకు లొంగి మహాత్మాగాంధీ ప్రతిష్టను తగ్గించడానికి ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం జరిగిందన్నారు. దేశంలో మహాత్మా గాంధీ, నెహ్రూ లాంటి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం బిజెపి చేస్తోందన్నారు. దీనికి నిరసనగా ఉపాధి హామీ పథకానికి మహాత్ముని పేరును కొనసాగించాలని ఉపాధి హామీ పథకం ప్రారంభించిన అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి వద్ద మంగళవారం ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, మేధావులు, ఉపాధి హామీ కూలీలు అందరూ పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జగనన్న కాలనీ వద్ద కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయరాదని నిరసన




వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణ శివారు ప్రాంతంలోని నేమతాబాద్ సమీపంలో ఉన్న జగనన్న కాలనీ వద్ద కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయరాదని వైకాపా మున్సిపాలిటీ వింగ్ అధ్యక్షుడు మహమ్మద్‌షఫీ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, రఘునాథ్‌రెడ్డిలు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపోస్టు యార్డ్ ఏర్పాటు ద్వారా ప్రజానీకం అనారోగ్యాల పాలవుతారని ఆరోపించారు. ఆ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో జగనన్న కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి సవిత ను కలిసిన పరిగి మండల టీడీపీ నాయకులు

**పరిగి డిసెంబర్ 22(ప్రభాతవార్త):**

సత్య సాయి జిల్లా టీడీపీ హిందూపురం పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వడ్డే హనుమయ్య అమరావతి లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రి సవిత ను మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియచేసి ఘనంగా సన్మానించారు అనంతరం పెనుకొండ నియోజక వర్గ అభివృద్ధి మరియు ప్రాజా సమస్యల పై చర్చించి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని, నాకు ఇచ్చిన పదవిని భాధ్యతగా నిర్వర్తిస్తానని, టీడీపీ కి విధేయుడిగా, ఆజన్మాంతం రుణపడి ఉంటానని,తెలియపరిచారు,ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి డి న్ ప్రవీణ్ రెడ్డి మరియు పరిగి లక్ష్మణరావు , తెలుగు యువత వంశీ, పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం కార్యదర్శి సుబ్బారావు, అధ్యక్షులు ఆదినారాయణ తదితరులు డిమాండ్ చేశారు. గుత్తి ఆర్ఎస్‌లో సోమవారం పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తికొండ రోడ్డులో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహం మీదుగా అంబేద్కర్ పార్క్, రైల్వే ఇనిస్టిట్యూట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కమీషన్ రికవరీని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ చనిపోయిన వెంటనే వారి కుటుంబానికి పెన్షన్ ఇవ్వాలని ఎనిమిదవ వేతన సంఘం పెన్షనర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ అలవెన్స్ 1000 నుండి 5వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఈ సుంకన్న, జాన్‌సాహెబ్, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదేవి, బ్యాంకు ప్రతినిధులు నాగరాజు, కృష్ణయ్య, ప్రసాదరావు, రిటైర్డ్ టిసి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఆర్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

### -ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన నమూనాలు
### -ప్రత్యేక ఆకర్షణగా మ్యాథ్స్ డే ఇంగ్లీష్ అక్షరాల ఆకారం



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ విక్రమ్

**ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**




మ్యాథ్స్ డే ఆకారంలో కూర్చొన్న విద్యార్థులు

ఉరవకొండ పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత నమూనాలను పరిశీలించిన ప్రిన్సిపాల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్రమ్ మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22న తమిళనాడులో జన్మనించిన శ్రీనివాస రామానుజన్ 1920 ఏప్రిల్ 26న అతి పిన్నవయసులో అనారోగ్యంతో మరణించారన్నారు. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావుల్లో ఒకరైన శ్రీనివాస రామానుజన్ శుద్ధ గణితంలో శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. కాగా మ్యాథ్స్ డే ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో విద్యార్థులు పాఠశాల మైదానంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## లక్ష్మినరసింహస్వామి ఆలయ హుండీల ఆదాయం రూ.23,81,920

### - గతంతో పోల్చితే దాదాపు రూ.10 లక్షలు తగ్గిన హుండీల ఆదాయం

**ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త**



హుండీ లెక్కింపును పరిశీలిస్తున్న ఇంచార్జ్ ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డి తదితరులు

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయ హుండీల కానుకల ఆదాయం 23,81,920 రూపాయలు సమకూరింది. గత సెప్టెంబరు 6వ తేదీ నుండి భక్తులు 107 రోజుల్లో శ్రీవారికి, కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారికి హుండీల ద్వారా సమర్పించిన కానుకలు, ముడుపులను ఆలయ ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ యం.వన్నూరుస్వామి, ఉరవకొండ కెనరా బ్యాంకు అప్రైజర్ పర్యవేక్షణలో సోమవారం ఆలయంలో లెక్కించారు. అన్నదాన హుండీల ద్వారా 216 రోజులకు 9,003 రూపాయలు, శాశ్విత హుండీల్లో నగదుతో పాటు 9 గ్రాముల 500 మిల్లీ గ్రాములు బంగారం, 250 గ్రాముల 500 మిల్లీ గ్రాములు వెండి వచ్చిందని ఈవో తెలిపారు. కాగా గత సెప్టెంబర్ 6న జరిగిన హుండీ లెక్కింపులో 110 రోజులకుగాను 33,75,028 రూపాయలు ఆదాయం సమకూరిన విషయం తెలిసిందే. గతంతో పోల్చితే ఆలయానికి దాదాపు 10 లక్షల రూపాయల ఆదాయం తగ్గిపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, ఎన్.విజయభాస్కర్, చాబాల ఎర్రిస్వామి, ఆమిద్యాల రామాంజినేయులు, తదితరులతోపాటు వివిధ సేవా సమితుల సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం ధ్వంసం

**డి.హిరెహాళ్ డిసెంబరు 22 ప్రభాతవార్త**



అక్రమ మధ్యమును ధ్వంసం చేస్తున్న పోలీసులు

డి.హిరెహాళ్ మండల పరిధిలో పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం ను రాయదుర్గం ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గురుప్రసాద్ రెడ్డి సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు. సోమవారం మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారి పక్కన ప్రైవేటు లేఔట్ కు తరలించి మద్యం ను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 9 కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యం 232 లీటర్లు, రూ. 1,03,916లు విలువ కలిగిన మద్యంను ధ్వంసం చేసినట్లు ఎస్సై చెప్పారు. అనంతరం మద్యం కేసుల్లో పట్టుబడిన 5 మోటార్ సైకిళ్ళను వేలం వేగా రూ. 30,916లకు వేలం పాటలో వేలందారులు కొనుగోలు చేశారని ఎస్సై తెలిపారు.

## వెంకటరెడ్డిపల్లి ఎంపీయుపి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం

### విజేతలకు బహుమతులు అందజేసిన మహిళా డిఎస్పి ఇందిరా

**పెనుకొండ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)**



గణితశాస్త్ర దినోత్సవం లో పాల్గొన్న మహిళా డిఎస్పి ఇందిర

పెనుకొండ పట్టణ పరిధిలోని వెంకటరెడ్డి పల్లి ఎంపీయుపి పాఠశాల యందు గణిత శాస్త్ర దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజం చిత్రపటానికి మహిళా డి.ఎస్.పి ఇందిరా పూలమాలవేసి జన్మ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గణిత అధ్యాపకురాలు భారతమ్మ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గులు వేసి,ఎగ్జిబిట్స్ తయారు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా డి.ఎస్.పి ఎం పీ ఇందిరా పాల్గొని ఉపాధ్యాయురాలు భారతి ని విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రేణుకాదేవి, కానిస్టేబుల్ హుస్సేన్,పోతన్న, నారాయణస్వామి,గిరిజమ్మ,కరుణకుమారి, రేష్మ భాను, ఆనందమ్మ, నరేష్ కుమార్, బాబు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి

**కుందుర్పి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**




రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కుందుర్పి మండలం అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత శాస్త్ర వేత్త రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పలువురు మాట్లడుతూ గణిత సిద్ధాంతాలను ప్రాచుర్యంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి రామానుజన్ అని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయమ్మ, జయశ్రీ ,లక్ష్మన్న, శివప్రసాద్, రేణుక ,తదితర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలలో సత్తా ఛాటిన పరిగి ఉపాధ్యాయుల జట్టు

**పరిగి డిసెంబర్ 22(ప్రభాత వార్త):**



విజయ ధరహాసంతో ఉపాధ్యాయులు

సత్యసాయి జిల్లా స్థాయి మహిళల త్రోబాల్ పోటీలో అద్భుత విజయం సాధించిన పరిగి స్పేకర్స్. జిల్లా స్థాయి పోటీలో ధర్మవరం మరియు కదిరి జట్టుపై అద్భుత విజయాన్ని సాధించి జనవరి 1న జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనటువంటి పరిగి జట్టు ఈ అద్భుత ప్రదర్శన పరిగి మండల విద్యాశాఖ అధికారులు మరియు ఎక్కువమంది ఉపాధ్యాయులు పాల్గొని వారి విజయాన్ని ఆస్వాదించడమైనది ఈ క్రమంలో జట్టును మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయ సంఘాలు అభినందించడం అయినది. ఇదే విధంగా రాష్ట్రస్థాయిలో జరిగేటువంటి పోటీలో కూడా అద్భుతమైనటువంటి ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయిలో కూడా విజయాన్ని అందుకోవాలని తెలియజేస్తూ వ్యక్తపరిచారు

## ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు

### - ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

**ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త**



శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి (జాతీయ గణిత దినోత్సవం) ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన గణిత ల్యాబ్‌లో విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత నమూనాలు ప్రదర్శించగా అందరినీ ఆకట్టుకునాయి. ఈ సందర్భంగా హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచ గొప్ప గణిత మేధావి అని ఆయన జీవిత విశేషాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

### -ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల చాకలి రవి

**ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త**



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పేద ఎస్సీ, ఎస్టీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల చాకలి రవి కోరారు. సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల చాకలి రవి మాట్లాడుతూ గ్రామీణ సామాజిక వైద్యుల ముసుగులో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఆర్ఎంపీ వైద్యులు అరకొర జ్ఞానంతో ఎలాంటి విద్యార్హతలు లేకపోయినా వైద్యం అందిస్తూ అనేకమంది మరణానికి కారణమవుతున్నారన్నారు. అంతే కాకుండా కమీషన్ల కోసం పేదలను కార్పొరేట్ ఆసుపత్రులకు పంపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా క్లీనిక్‌లు నిర్వహిస్తూ మిడిమిడి జ్ఞానంతో వైద్యం చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాపోయారు. అనేక మంది ఆర్ఎంపీలు పేద రోగులను అడ్డుపెట్టుకొని వేలు, లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారన్నారు. సామాజిక స్పృహ కల్గినవారు ఎవరైనా ప్రశిస్తే వారిపై బ్లాక్ మెయిల్ ఆరోపణలు చేస్తూ ఎదురుదాడి చేస్తున్నారని వాపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

